నెల్లూరు పరిధిలో నేషనల్ హైవే పై ఫ్లై ఓవర్లు, వెహికల్ అండర్ పాస్‌లు ఎప్పటికి పూర్తవుతాయి?

నెల్లూరు రూరల్, జులై 25, ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్ సభలో నెల్లూరు పరిధిలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేయాల్సిన వెహికల్ అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్లపై ప్రశ్నలు వేశారు. గొలగమూడి జంక్షన్, చింతారెడ్డిపాలెం జంక్షన్, బుజబుజ నెల్లూరు వద్ద రెండు వెహిక్యులర్ అండర్ పాసులు, రెండు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి 2019లో ఎన్‌హెచ్‌ఏఐ ద్వారా ఏదైనా ప్రతిపాదన ఉందా, ఉంటే దాని వివరాలు తెలియజేయాలన్నారు. అలాగే ఎన్‌హెచ్‌ఏఐ సర్వే పూర్తి చేయ డంలో జాప్యానికి గల కారణాలు, సర్వేలు పూర్తయ్యే సమయం ఎన్‌హెచ్‌ఎఐ డిపిఆర్‌ఓ ప్రారంభించే సమయం, పూర్తయ్యే తేదీలను తెలపాలని కోరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రోడ్డు, రవాణా, హైవే శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహిక్యులర్ అండర్ పాస్, నెల్లూరు టి. జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్, సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. అలాగే చింతారెడ్డిపాలెంలో వీయూపీ నిర్మాణానికి ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర మంత్రి వివరించారు.

జిల్లా పోర్టుల స్థితిగతులపై కేంద్ర మంత్రితో ఎంపి వేమిరెడ్డి చర్చ

నెల్లూరు రూరల్, జులై 25, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా పరిధిలోని పోర్టుల స్థితిగతులపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో చర్చించారు. గురువారం డిల్లీలోని మంత్రి ఛాంబర్‌కు చేరుకున్న ఎంపి ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం కేంద్ర మంత్రితో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాలో ఉన్న పోర్టులు, వాటి స్థితిగతులు చేయాల్సిన అభివృద్ధిపై చర్చించారు.

అపోలో ఆసుపత్రిలో మెదడుకు ఎండోస్కోపీ సర్జరీ

నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త – వైద్యం మెదడులో తీవ్ర రక్తస్రావం జరిగినా, పుర్రె ఓపెన్ చేయకుండా ఎండోస్కోప్ ద్వారా సర్జరీ చేసి ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడమని అపోలో ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం నగరంలోని ఆసుపత్రులు జరిగిన విలేకరుల సమావేశంలో వివరించారు. కందుకూరు పట్టణానికి చెందిన వృద్ధుడు వారం క్రితం తీవ్రమైన తలనొప్పితో ఒంగోలులో చికిత్స పొందాడన్నారు. అక్కడ వైద్యం జరుగుతుండగానే స్పృహ తప్పిపోయాడన్నారు. ఈ స్థితిలో నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి రోగిని తీసుకువచ్చారన్నారు. అపోలో హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ రోగికి ఎంఆర్ఐ స్కాన్ చేయగా మెదడులో రెండోసారి రక్తస్రావం జరుగుతన్నట్లు గుర్తించామన్నారు. అతనికి పుర్రెని ఓపెన్ చేసి రక్తస్రావాన్ని అరికట్టాల్సి ఉందన్నారు. అయితే అతని ప్రాణానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నందున ఆ ప్రయత్నాన్ని వివరించామన్నారు. కేసును చాలెంజింగ్‌గా తీసుకొని ఎండోస్కోపిక్ పరికరం ద్వారా పుర్రెను ఓపెన్ చేయకుండానే మెదడులోని గడ్డకట్టిన రక్తాన్ని తొలగించామన్నారు. వెంటనే రోగి కోలుకుని డిశ్చార్జ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి ఆపరేషన్ గురించి ఒకటికి నాలుగు సార్లు పరిశీలించగా ఇండియాలోనే ఇక్కడ తొలి కేసుగా నమోదయిందన్నారు. అత్యంత ఆధునిక ఆపరేషన్ థియేటర్, క్రిటికల్ కేసులను కూడా తీసుకొని బ్రతికించగలుగుతున్నామన్నారు. ఈ సమావేశంలో అనస్తీసియా విభాగాధిపతి డాక్టర్ రాజమోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

కావలి ఐయంఎ డాక్టర్లను సత్కరించిన వైద్యశాఖ మంత్రి సత్యకుమార్

కావలి, జులై 25 ప్రభాతవార్త కావలి ఐయంఎ అధ్యక్షుడు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, ఐయంఎ గౌరవాధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఐయంఎ డాక్టర్లను వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ దుశ్శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గురువారం సచివాలయంలోని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఐయంఎ డాక్టర్లు కలిశారు. జులై 1 డాక్టర్స్‌డే సందర్భంగా కావలి ఐయంఎ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 1273 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆల్‌టైమ్ రికార్డు సాధించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కావలి రెడ్‌క్రాస్ సహకారంతో చేసిన రక్తదాన శిబిరం రికార్డును సృష్టించింది. రక్తదానంలో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించిన కావలి ఐయంఎ డాక్టర్ల బృందాన్ని మంత్రి సత్యకుమార్ సత్కరించారు. సేవాభావంతో మరింత చొరవగా ముందుకు నడవాలని ప్రజల ప్రశంసలు పొందాలని వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐయంఎ కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ఐయంఎ సభ్యులు డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ గోపి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, కావలి ఐయంఎ డాక్టర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను సత్కరించిన కావలి ఎమ్మెల్యే కావ్య

కావలి, జులై 25 ప్రభాతవార్త రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను గురువారం సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిశారు. మంత్రి సత్యకుమార్‌ను దుశ్శాలువతో సత్కరించి పూలబొకెను ఎమ్మెల్యే కావ్య అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ మేయర్

నెల్లూరు కార్పొరేషన్,జులై 25,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా సూర్యతేజ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ గురువారం కార్యాలయంలోని కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

మేయర్ ను కలిసిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్ ,జులై 25,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూర్య తేజ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ కు వెళ్లి మేయర్ స్రవంతిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు.

పారిశుద్ధ్య విధుల్లో రక్షణా ఉపకరణాలు ధరించేలా జాగ్రత్తలు వహించండి

కమిషనర్ సూర్య తేజ

నెల్లూరు కార్పొరేషన్,జులై 25,ప్రభాతవార్త: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా రక్షణా ఉపకరణాలు ధరించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఆయా విభాగాల అధికారులను పరిచయం చేసుకుని, వారి విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ డివిజనులో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కార్మికుల మస్టర్ ముగించాలని సూచించారు. పారిశుద్ధ కార్మికులకు కేటాయించిన యూని ఫామ్, గ్లౌజ్, అప్రాన్, చెప్పులు, అవసరమైన పనిముట్లను పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానులను సంప్రదించి, వారి ప్రాంగణాలను స్వచ్ఛందంగా పరిశుభ్ర పరుచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక్కో ప్రాంతంలోని ఖాళీ స్థలాలను గుర్తించి గ్యాంగ్‌వర్క్ ద్వారా జెసిబిల సహాయంతో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ప్రథమ ర్యాంకు సాధించేందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు, బహిరంగ ప్రదేశాల్లో, వీధుల కూడళ్లలో చెత్త వేసే వారిని గుర్తించాలని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగానికి అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పడాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ ,చెత్త తరలింపు వాహనాలకు సమయానుకూలంగా మరమ్మత్తులు చేయించడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని, వెహికల్ షెడ్ ను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్. ఈ సంపత్ కుమార్, ఈ. ఈ లు సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్ మోహన్‌రెడ్డి, జిజియాబాయి, శానిటేషన్ సుపర్వైజర్, శానిటేషన్ విభాగం సిబ్బంది సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

సైదాపురం, జులై 25, ప్రభాతవార్త బాలల హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గూడూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లోకనాథం తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ లోకనాథం మాట్లాడుతూ విద్యార్థులు భాగా చదువుకుని బాలల హక్కుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అదే విధంగా వాహన దారులు ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సమాజంలో ఉన్న వారికి కూడా విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, లాయర్లు ఏకేఆర్, మహబూబ్ భాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయండి

నెల్లూరు కార్పొరేషన్,జులై 25,ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ఆస్థి పన్నుల వసూళ్లకై రెవెన్యూ శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు 26 శాతం పన్నుల వసూళ్ల మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించాలని ఆదేశించారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావవేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించిన కమిషనర్ సూర్య తేజ

నెల్లూరు కార్పొరేషన్,జులై 25,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను కమిషనర్ సూర్య తేజ గురువారం పర్యవేక్షించారు. ముందుగా స్థానిక కుక్కలగుంట వెహికల్ షెడ్ ను తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో కమిషనర్ సంభాషించారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు ,ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పెద్ద మార్కెట్, చేపట మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్‌సమస్యలను, న్డైను కాలువల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత మున్సిపల్ వాటర్ లోని హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించారు. సమీపంలోని వీధి కుక్కల శస్త్ర చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్, వీధి కుక్కల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలను వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మాగుంట లే అవుట్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఈఈ చంద్రయ్య, డి. ఈ ఇన్స్పెక్టర్ లె, ఏ. ఈ సురేష్, ఆరోగ్యశాఖాధి కారి డాక్టర్ చైతన్య, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు. ఏ. ఈలు, సచివాలయ శానిటేషన్‌కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో హత్యా రాజకీయాల సంగతేంటి

నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త – వైద్యం బాబాయ్ హత్యకేసులో ఢిల్లీలో ధర్నా చేయలేదని, నేడు తమ పార్టీ కార్యకర్తను హత్యచేశారని ఢిల్లీలో జగన్ ధర్నా చేయడం విచిత్రంగా ఉందని, వివేక హత్య కేసులో ఆనాడు ఎందుకు ధర్నా చేయలేదని, గత వైసిపి పాలనలో జరిగిన హత్యా రాజకీయాల సంగతేంటి జగన్ అంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ ప్రశ్నించాడు. గురువారం నగరంలోని బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భరత్ కుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ సుబ్రమణ్యం కార్ డ్రైవర్‌ని మర్డర్, మీ వైసిపి నాయకుల వల్ల కావలిలో కరుణాకర్ ఆత్యహత్య చేసుకుంటే, మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక ఎంపిని దారుణంగా కొట్టి ఆధారాలు లేకుండా చేసిన ప్రభుత్వ మీది కాదని ప్రశ్నించారు. నేను ధర్నా చేస్తే, నిలదీస్తే నా మీదే 10 కేసులు పెట్టారు అని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్ కుమార్ మండిపడ్డారు. మీ ప్రభుత్వంలో మా బాబాయ్‌ని ఎవరు చంపారు ఎందుకు చంపారు అనిధర్నా ఎందుకు చేయ్యలేదు అని నిలదీశారు. రాష్ట్రమంతా దేశమంతా తెలుసు మీ బాబాయిని ఎవరు మర్డర్ చేశారో వాళ్లకే మీరు ఎంపి టికెట్ ఇచ్చారని, మున్సిపల్ మంత్రి నారాయణని ఎన్నికల ముందు ఏ విధంగా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టారో రాష్ట్ర ప్రజలంతా చూశారని, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపిలు ముఖ్యమంత్రి మీద కావచ్చు పవన్ కళ్యాణ్‌ని కూడా ఆఖరికి వైజాగ్ వస్తే పోలీసులతో ఏ విధంగా నిర్భందించారో అందరికీ తెలుసు అన్నారు. రిషికొండలో 500 కోట్ల రూపాయిలతో ప్యాలెస్ కట్టుకుని ధనాన్ని ఎంత దుర్వినియోగం చేసావో, ఈ రాష్ట్రా అభివృద్ధిని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టావని ప్రజలందరూ గమనించి నీకు సరైన గుణపాఠం చెప్పారన్నారు. నిన్న అసెంబ్లీలో మద్యం మీద శ్వేత పత్రం విడుదల చేస్తే, దాంట్లో లక్ష కోట్లు మనీ ట్రాన్సాక్షన్ చేయడం జరిగింద న్నారు. ఈ రోజు చిన్న చిన్న షాపుల్లో కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ వాడుతుంటే నువ్వు క్యాష్ తీసుకున్నావ్ అని లక్ష కోట్ల రూపాయిలలో వేలకోట్ల రూ పాయిలు అవినీతి జరిగిన పరిస్థితిని చూశాం అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇచ్చిన ఇలు ్లలు అన్ని మీ కార్యకర్తలకు ఇచ్చుకొని, ఎక్కడ చూసిన ఇసుక, గ్రావెల్, మైనింగ్ అన్ని దోచుకున్నారు. ఈ రోజు ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులకు స్వేచ్ఛ ఇచ్చి నీతిగా నిజాయితీగా చేస్తుంటే ఎన్డీఏ ప్రభుత్వాన్ని అబాసపాలు చేయాలని చూస్తున్నారు. ఈ విధంగా చేస్తే మీకే శిక్ష పడుతుందన్నారు. వినుకొండలో వ్యక్తిగత మర్డర్‌ని ఎన్‌డిఏ పార్టీకి ఆపాదించి ఈ రోజు ఢిల్లీలో ధర్నా చేస్తున్నావ్. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని వందల మర్డర్లు చేయించారు. మేము ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అడుగుతున్నాము. సింహం సింగిల్‌గా వస్తాది అంటూ చెప్పి నిన్న ఢిల్లీలో అందరి పార్టీల మద్ధతు కోరుతూ ఉన్నావు. మీ అక్కచెల్లెలు ఇద్దరికి ఏమైనా న్యాయం చేసావా? అని మండిపడ్డారు. కడపఎంపి అవినాష్‌ని వెంటనే అరెస్టు చేయాలని జగన్‌ని శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, నమామిగంగే కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా కార్యదర్శిలు చిలకా ప్రవీణ్ కుమార్, దాసరి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ముని సురేష్, కో కన్వీనర్ పిడుగు లోకేష్, ఇరిగేంద్ర పాల్గొన్నారు.

కావలి యడవల్లిలో చేనేత క్లస్టర్ ఏర్పాటుపై సమావేశం

అనుమసముద్రంపేట, జులై25, ప్రభాతవార్త : ఏఎ స్‌పేట మండలంలోని కావలి యడవల్లి గ్రామంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుపై గురువారం ప్రత్యేక సమా వేశాన్ని చేనేత కార్మికులతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముప్పూరి ధనమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నెల్లూరు జిల్లా చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.వరప్రసాద్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మాధవి పాల్గొన్నారు. ఈసందర్భంగా కావలి యడవల్లి గ్రామంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు గురించి చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించి పలు విషయాలు సమస్యలపై చేనేత కార్మికులకు ముద్ర లోన్లు, వర్క్‌షెడ్లు అండ్ హెచ్‌ఎస్‌ఎస్ సా మాగ్రి తదితర అంశాలపై చేనేతలకు అవగాహన కల్పించారు. ఈమేరకులోన్లు విషయమై గ్రామంలోని కెనరా బ్యాంక్ మేనేజర్‌తో చేనేత జౌళి శాఖ అధికారులు చర్చించారు. ఈకార్యక్రమంలోమాజీ జిల్లా టి డిపి యువత అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు, గ్రామ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి !

కావలి, జులై 25 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి పెద్దగా ఒరిగిందేమి లేదని సిపియం పార్టీ నేతలు తెలిపారు. సిపియం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కావలి ఏరియా వైద్యశాల ఎదురుగా ట్రంకురోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం.పుల్లయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గతంలో మన రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు ఊసే లేదన్నారు. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యమైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు తీసుకురావడంలో విఫలమయ్యారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ప్రత్యేక బడ్జెట్‌తో పాటు విభజన హామీల కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రానికి విభజన హామీలు ఎన్నో ఇచ్చారన్నారు. ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మన రాష్ట్రానికి ద్రోహం జరిగిందన్నారు. రామాయపట్నం పోర్టు మేజర్ పోర్టుగా గుర్తించలేదన్నారు. ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు టి.మాల్యాద్రి, పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, జి.మధుసూదనరావు, జి.కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణయ్యతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు పంచాయతీలలో గ్రామ సభలు

ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త : పంచాయతీలలో చేయాల్సిన అభివృద్ధి పనులు వాటి తీర్మాణాలపై చర్చించి సమస్యల పరిష్కారం వైపు ప్రణాళికలు సిద్ధం చేసుకునేలా స్థానిక సర్పంచ్‌ల అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు ఉలవపాడులో మండలంలోని చాకిచెర్ల, పెద్దపుట్టపుపాలెం, రామాయపట్నం పంచాయతీలలో గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.విజయ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఓడీఎఫ్ జలజీవన్ మిషన్ అంశాలపై వివరించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వాడకాన్ని అలవర్చుకోవాలని, జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్లు లేని వారిని రెండు రోజుల్లో గుర్తించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ సభలలో పంచాయతీలలో చేపట్టాల్సిన పనుల గురించి ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేసి వారి తీర్మాణాలను గ్రామ సభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన పనుల వివరాలు గురించి వాటి ఫొటోలను నేషనల్ పంచాయతీ పోస్టర్ల నందు అప్‌డేట్ చేయటం జరిగిందని పంచాయతీ కార్యర్శులు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయి స్కూల్లో ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త : ఉలవపాడు సాయి స్కూల్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కేశవరపు శేషమ్మ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గుర్రం జాషువా రాసిన గబ్బిలం సాహిత్య చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు. తెలుగు సాహిత్యంలో మొదటి దళిత కవిగా పేరు గాంచారని తెలిపారు. ప్రిన్సిపాల్ మౌనిక మాట్లాడుతూ విశ్వనరుడుగా ఖ్యాతిగాంచిన జాషువా మొదట ఉపాధ్యాయుడుగా ఆల్ ఇండియా రేడియో వర్డ్ ప్రొడ్యూసర్‌గా ఇలా అనేక వృత్తులలో సేవలందించి అంచెలంచలుగా ఎదిగి సాహిత్య అకాడమీ అవార్డు సైత పొందారన్నారు. తెలుగు గుర్రం జాషువా ఎక్కడైతే ఉన్నత వర్గాలచేత చీత్కరించబడ్డాడో వారిచేతనే సత్కరించబడిన వారిని, నేటి తరానికి ఆయన స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుని అభినందించిన మండల విద్యాశాఖ అధికారి

ఉదయగిరి,జులై 25,ప్రభాతవార్త: ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి మండల పరిషత్ ప్రథమికోన్నత పాఠశాల వెంకటరావుపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి 4 రోజులుగా జరుగుతున్న శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు,స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూమ్మెంట్ పనులు,విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్యాలను మధ్యాహ్న భోజనం పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నేటి శిక్ష సప్తహ్ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం,మన దేశ సంస్క్ృతి అభివృద్ధి,నృత్యాలు,జానపద గేయాలు ప్రదర్శనలు చూస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశ ఔన్నత్యానికి నిదర్శనమని అన్ని మతాలు,కులాలు,జాతులు ప్రజలు అందరూ ఒకటేనని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని,ఎన్నో మతాలు జాతులు ప్రజలు మన దేశంలో నివసిస్తున్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ అందరూ ఒకటిగా ఉండడం మన దేశ గొప్ప లక్షణమని విద్యార్థులకు తెలియజే శారు. విద్యార్థులు వేసిన భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శన,విద్యార్థుల వేషధారణలు,హరిదాసు,ఎరుకుల స్వామి ,సరస్వతీ దేవి వేషధారణలు చాలా బాగున్నాయని ప్రధానోపధ్యాయులు ఎం బలరామయ్య ని యొసుబరి సరస్వతి మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

నిల్వ ఉన్న నీటిలో గంభూషియా చేపలను విడుదల చేస్తున్న డాక్టర్ శివ కల్పన

ఉదయగిరిజులై 25,ప్రభాతవార్త: గండిపాలెం పి.హెచ్.సి పరిధిలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ కొరకు గంభూషియా చేపలను విడుదల చేశారు.గురువారం డాక్టర్ ఎం.శివ కల్పన ఆధ్వర్యంలో ఉదయగిరి లోని కోనేరు,ఆనకట్ట సమీపంలోని చెరువు,బాలాజీ నగర్ ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ శివ కల్పన మాట్లాడుతూ నీటిలో నిల్వ ఉన్న దోమ లార్వాలను ఈ చేపలు ఆహారంగా తీసుకుంటాయని తద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టగలమని తెలిపారు.దోమల ద్వారా వ్యాపించే కీటక జనిత వ్యాధులైనా డెంగ్యూ,మలేరియా,చికన్‌గున్యా,ఫైలేరియా తదితర వ్యాధులను నివారించవచ్చునన్నారు.దోమల నివారణ కొరకు నిరంతరం శ్రమిస్తున్న గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వైద్య సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు,గండిపాలెం పి హెచ్ సి హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకటసుబ్బయ్య,ఆరోగ్య పరిరక్షకురాలు అంకమ్మ,ఆరోగ్య కార్యకర్తలె నూర్జహాన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సచివాలయాలకు ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి చిత్రపటాలు బహుకరణ

సీతారామపురం జులై 25 ప్రభాతవార్త : మండలకేంద్రమైన సీతారామపురంలో బిట్,1 సచివాలయం మరియు బిట్,2 సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఉదయగిరి నియోజకర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చిత్రపటాలను టిడిపినాయకులు సింగాల నాగేష్,మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు ఆద్వర్యంలో బహుకరించారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతు ఎన్‌డిఎ కూటమి అఖండ మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా సీతారామపురం బిట్,1,బిట్,2 సచివాలయాలకు మండల నాయకులంతా చిత్రపటాలను బహుకరించడం జరిగింది.ఎన్‌డిఎ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన హామిలలో ప్రతి ఒక్కటి నెరవేరుస్తారని అన్నారు,మెగా డిఎస్‌సి, అన్నా క్యాంటిన్లు వృద్దులకు 4 వేల పెన్షన్లు వికలాంగులకు 6 వేల పెన్షన్ పెంపు సామాన్య కుటుంబాలకు ఉచిత ఇసుక ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా అనేక పధకాలు అమలు చేసి ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అణుగుణంగా ఎన్‌డిఎ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పధంలో ముందుకు వెళుతుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటి బాగ్యకుమారి, చెన్నకేశవులు,జాషువా, రాజా, పెద్దగౌస్,కిరణ్,రాజేష్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అదనపు పొగాకు అమ్మకాల క్లస్టర్ ప్రారంభం 29నుండి

మర్రిపాడు,జులై25,ప్రభాతవార్త : అదనపు పొగాకు అమ్మకాలు జులై 29నుండి ప్రారంభమవుతాయని మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు వేలంకేంద్ర నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. అదనపు పొగాకు అప్లికేషన్‌ను సూపర్‌వైజర్‌కి ఇచ్చి అదనపు కోట కంప్యూటర్‌లో నమోదు చేసిన తర్వాత మాత్రమే పొగాకు బేళ్ళఅమ్మకానికి తీసుకు రావాలని పొగాకు రైతులకు తెలిపారు. పొగాకు బేళ్ళు 150కేజీలకు మించి ఉన్న బేళ్ళను కాటాలు తిరస్కరిస్తారని , కాటాలు వేసే సమయంలో దగ్గర ఉండి నెంబర్లు వేయించుకోవాలన్నారు. హీట్, సాఫ్ట్, డ్యామేజ్ బేళ్ళను తిరస్కరిస్తారన్నారు. డిసిపల్లి వేలంకేంద్రం పరిధిలో 29వ తేదీ సోమవారం మర్రిపాడు క్లస్టర్, 30న తిక్కవరం క్లస్టర్, 31న పొంగూరు క్లస్టర్, ఆగస్ట్ 1న దుత్తలూరు, ఆదూరుపల్లి క్లస్టర్, 2న గుండెమడకల క్లస్టర్, 3న డిసిపల్లి క్లస్టర్, 5వ తేదీ సోమవారం నెల్లూరుపాళెం క్లస్టర్, 6న ఆదూరుపల్లి క్లస్టర్ వారు బేళ్ళను అమ్మవచ్చని రాజశేఖర్ తెలిపారు.

ఆధార్ ప్రత్యేక నమోదు కార్యక్రమం

వింజమూరు,జులై25,ప్రభాతవార్త : మండ లంలోని ఆధార్ అప్‌డేట్‌కు, నూతన నమోదుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురు వారం ఎంపిడిఓ కార్యాలయంలో వింజమూరు, గుండెమడకల సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు సునీల్, అబ్దుల్ బాషాలు ఆధార్ సేవలను అందజేశారు. 5సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు నమోదు, 7నుండి 15వరకు , 15నుండి 17వరకు ఆధార్ మార్పులు , చేర్పులు చేస్తారని , బయోమెట్రిక్ సరళతరం చేసేందుకు వీలుంటుందని ఎంపిడిఓ రాజేష్ బాబు తెలిపారు.

పల్లెలకు విస్తరించిన సైబర్ నేరగాళ్ళు

వింజమూరు,జులై25,ప్రభాతవార్త : ప్రస్తుతం పట్టణ, నగర ప్రాంతాల్లో జరుగుతున్న సైబర్ నేరాలు ప్రస్తుతం పల్లెలకు పాకి ప్రజలను భయపెడుతున్నారు. ఇలాంటి సంఘటన వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో చోటుచేసుకుంది. బొమ్మరాజు చెరువు అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న నీలం విజయమ్మకు సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి ఫోన్ చేస్తున్నామంటూ అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని ఒక్కసంవత్సరం లోపు తల్లిదండ్రుల ఫోన్‌నెంబర్లు కావాలంటూ కోరారు. కార్యకర్త ఫోన్ చేసిన వ్యక్తిని ఎందుకు అని అడగ్గా ప్రభుత్వం ఒక్కసంవత్సరంలోపు చిన్నారులకు నగదు అందజేస్తుందని తెలిపారన్నారు. దాంతో విజయమ్మ తన కేంద్ర పరిధిలోని నలుగురు చిన్నారుల తల్లిదండ్రుల ఫోన్‌నెంబర్‌లను ఇచ్చారు. సైబర్ నేరగాడు బొమ్మిరాజు చెరువులోని రాజ్యలక్ష్మికి ఫోన్ చేసి హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి ఫోన్ చేస్తున్నాం తమ కుటుంబ సభ్యుల వివరాలను కావాలని , ప్రభుత్వం మీ ఖాతాలో నగదు జమచేస్తుందన్నారన్నారు. వెంటనే రాజ్యలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తకు ఆధార్‌కార్డులు అందజేసి ఉండగా నిజమేనని నమ్మి సైబర్ నేరగాడు చెప్పిన విధంగా ఫోన్‌పే ఓపెన్ చేసి బ్యాలెన్స్ చూసుకుంటుండగానే రాజ్యలక్ష్మి ఖాతా నుండి 18వేల రూపాయలు నగదు డెబిట్ అయ్యిందని దాంతో ఆమె భ యపడిపోయింది. దాంతో రాజ్యలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తకు ఫోన్ చేసి చెప్పింది. దాంతో విజయమ్మ త్వరపడి మరో చిన్నారితల్లికి ఫోన్ చేయగా ఫోన్ బిజీగా రావడంతో మరో నెంబరుకు ఫోన్ చేసి చెప్పడంతో వారు సైబర్ నేరగాడి బారిన పడకుండా ఆపగలిగారు. ఇటువంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వింజమూరు పోలీసులు తెలిపారు.

బీసీజీ వ్యాక్సినేషన్ డ్రైవ్

గుడ్లూరు, జులై 25, ప్రభాతవార్త : గుడ్లూరు పీహెచ్‌సీలో అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ డ్రైవ్‌ను గురువారం నిర్వహించారు. రామాయపట్నం పోస్ట్ సేఫ్టి మేనేజర్ పోలారావు, టీమ్ మెంబర్స్ ఆధ్వర్యంలో ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. దాదాపు 100కు పైగా సిబ్బంది, వర్కర్స్ పాల్గొని టీబీ ప్రివెంటివ్ వ్యాక్సిన్ అయిన బీసీజీ వ్యాక్సిన్‌ను వేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలారావు మాట్లాడుతూ టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ఆరు రకాల కేటగిరీ వాళ్ళకు వేస్తారన్నారు. డయాబెటిక్ పేషెంట్స్‌కి, 60సంవత్సరాలు పైబడిన వారికి, గడిచిన ఐదు సంవత్సరాలు టీబీ పేషెంట్స్‌కి, 2021 నుండి 2023 టీబీ పేషెంట్స్ యొక్క ఇంట్లో ఉన్నటువంటి 18 సంవత్సరాలు పైబడిన వారు, బాడీ మాస్ ఇండెక్స్(బీఎంఐ' 18 పాయింట్లు కన్న తక్కువ ఉన్నవారు, బీడీ, పొగాకు అలవాటు ఉన్నవారు వేయించుకోవాలన్నారు.

సంఘమిత్ర సిబ్బందికి అన్‌లైన్‌లో వి.పి.ఆర్.బి ట్రైనింగ్

రాపూరు,జూలై25ప్రభాతవార్త : సంఘమిత్ర సిబ్బందికి అన్‌లైన్‌లో వి.పి.ఆర్.బి ట్రైనింగ్ జరుగుతుందని ఈ ట్రైనింగ్‌లో అందరూ సీ.సీలు,వి.ఓ.ఎలు,ఎ.సీలు అందరూ పాల్గొనాలని డి.ఆర్.డి.ఏ కార్యలయ అధికారులు పి.భాను ప్రసాద్,జీవి కుమర్‌లు కోరారు. గురువారం రాపూరు లోని సంఘమిత్ర కార్యలయాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఈ ట్రైనింగ్‌లో ఏ.సిలు,సీ.సీలు,వి.ఓ.ఎలు అందరూ పాల్గొని గ్రామ అభివృద్ధి ప్రణాళికలను ఏ విధంగా తయాలు చేయాలో తెలుసుకోని వాటిని అమలు పరిచేందుకు గ్రామ సభలో ఆమొదం తీసుకోవాలన్నారు.వీరి వెంట ఇన్‌చార్జ్ ఎపియం మాధవి, ఇతర సిబ్బంది వున్నారు.

నార్తుమోపూరులో ప్రత్యేక ఆధార్ క్యాంప్

అల్లూరు, జులై 25 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్తుమోపూరు సచివాలయంలో గురువారం ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను నిర్వహించారు. ఆధార్ క్యాంప్‌లో 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయసు వరకు ఆధార్‌కార్డు లేని వారికి ఆధార్‌కార్డు చేయడం, వేలి ముద్రలు సరిగా పడని వారికి సరి చేయడం, పేరు, చిరునామా, వయసు, ఫోటోకు ఏవైనా తప్పులు సవరించడం, ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబరు లింక్ చేయడంజరుగుతుందని నార్తుపంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధార్‌సెంటర్ నిర్వాహకులు నిరంజన్, సచివాలయ సిబ్బంది తిరుమలేష్, సురేష్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం' కు కృతజ్ఞతలు

అనంతసాగరం,జులై25,ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి అనంతసాగరం తెలుగుదేశం పార్టీ నాయకులు కేతా శ్రీనివాసులురెడ్డి, చల్లా శివారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రమైన అనంతసాగరంలోని చెరువుతూము నుండి నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతునారని ఈవిషయమై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులతో వెంటనే రైతులు ఇబ్బందులు పడకుండా నీరు అందించేందుకు మరమ్మత్తులు చేయించాలని ఆయన ఆదేశించినట్లు వారు తెలిపారు. వారం రోజులపాటు తూముకు మరమ్మత్తులు పనులు చేసి పొలాలకు నీటిని విడుదల చేశామన్నారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని మరమ్మత్తులు చేయించిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డికి మండల రైతులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కొడవలూరు జులై 25 ప్రభాతవార్త: కొడవలూరు మండలం, నార్తురాజుపాలెం సెంటర్‌లోని బుచ్చి ఆటోస్టాండు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్థానికుల గుర్తించి, వెంటనే కొడవలూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం నోటి నుండి నురుగులు, ప్రక్కన పడి ఉన్న కూల్‌డ్రింక్ బాట ిల్ మరియు గులికలు ప్యాకెట్ ఉండటంతో మృత్యుడు కూల్‌డ్రింక్స్‌లో గులికలు కలపుకొని త్రాగి మృతి చెంది ఉండవచ్చునని, అంతేకాక మృతుడికి వయసు 55 నుండి 60 మధ్యలో ఉండ వచ్చు అని తెలి పారు. మృత దేహాన్ని పంచాయితీ సిబ్బంది సహాయంతో నెల్లూరు ప్రభుత్వ హాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

గ్రామసభలలో ప్రణాళికలు సిద్ధం

సీతారామపురం జులై 25 ప్రభాతవార్త : పంచాయితీలలో చేయవల్సిన అభివృద్ధి పనులు వాటి తీర్మానాలపై చర్చించి సమస్యల పరిష్కారం వైపు ప్రణాళికలు సిద్ధం చేసుకునేలా స్థానిక సర్పంచ్‌ల అధ్యక్షతన పంచా యితీ కార్యదర్శులు మండలంలోని బసినేనిపల్లి, అయ్యవారిపల్లి, పంచాయితీలలో గ్రామ సభలు జరిగా యి.గ్రామ సభలలో ముఖ్యమంగా ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్‌లో భాగంగా త్రాగునీటి కుళవాయి సౌకర్యం కల్పిస్తున్నామని కనక్షన్ అవసరమైన వారు సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని గ్రామంలోని ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పనిసరిగా నేర్మించుకోని వాటిని వినియోగించుకోవాలని ఎంపిడిఓ అబ్దు ల్‌కలాం ఆజాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భార్గవి, ఏఇ ప్రవీణ్‌కుమార్, గ్రామస్తులు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

ఆత్మకూరు,జులై25,ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై గురువారం నిరసన తెలిపారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు దేశం ప్రజా అవసరాలకు ఏమాత్రం ఉపయోగం లేదని కేవలం కార్పోరేట్లకు వారి అభివృద్ధికి దోహదపడేలా మాత్రమే ఈ బడ్జెట్ కేటాయించారని సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా ఉందని తెలుపుతూ నిరసన తెలిపారు. రాష్ట్ర విభజనకు గురై ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ కేంద్ర బడ్జెట్ ద్వారా ఒరిగిందేమీ లేదని అమరావతి అభివృద్ధికోసం అంటూ ఇచ్చిన నిధులు అప్పుగా ఇస్తున్నామని దానికి వడ్డీ లెక్కలు చెప్పి మరీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం విధివిధానాలకు వ్యతిరేకంగానినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు , సానుభూతిపరులు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

గండిపాళెం రెసిడెన్షియల్ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

ఉదయగిరి,జులై 25,ప్రభాతవార్త: ఉదయగిరి రూరల్ గండిపాళెం లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దకఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిఆల్ జె.పుష్పరాజ్ తెలిపారు.తెలుగ పిజీటి,గణితం టిజిటి మరియు స్టాఫ్ నర్సు సిబ్బంది కావాల్సివుందని తెలిపారు.2018 డిఎస్సి నియమ నిబంధనలు ప్రకారం ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేది లోపు తమ వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారం,అర్హతలు గల జిరాక్స్ పత్రాలను పాఠశాలలో సమర్పించాలని కోరారు.జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు ఆధారంగా తీసుకొని ఎంపిక చేస్తారని ప్రిన్సిపాల్ జె.పుష్పరాజ్ తెలిపారు.

కుష్టువ్యాధిపైన అవగాహన

కలువాయి జులై 25 ప్రభాతవార్త : మండలంలోని కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫ్రిన్సిఫల్ కె .మహబూ భాషా ఆద్వర్యంలో జిల్లా వైద్యాధి కారులు సురేంద్రబాబు నరసిం హులు ,మోహన్ రావు లు పాల్గొని కుష్టువ్యాధి సోకడం వలన శరీరంలో జరిగే మార్పు లను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ పరిశరప్రాంతాలలో ఇటువంటి లక్షణాలు గుర్తించినట్లు అయితే మెడికల్ సిబ్బందికి తెలియజేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈనెల 18 నుండి ఆగష్టు 2 వ తేది వరకు జాతీయ ఆరోగ్య మిషన్ సహకారంతో రాష్ట్రంలో కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వైద్యధికారులు తెలిపారు.ఈకార్యక్రమంలో కళాశాల ఫ్రిన్సిఫల్ మహబూబాషా,కుల్లూరు పిహెచ్‌సి సూపర్‌వైజర్ బాగ్యలక్ష్మీ, సచివాలయం ఎఎన్ఎంలు ప్రశాంతి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె.కిషోర్, అద్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ ఉద్యాన కళాశాల విద్యార్థులకు ఉచిత శిక్షణ నిర్వహించిన రైతు స్ఫూర్తి సీఈఒ వై బాలచంద్ర

ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త : వైఎస్సార్ ఉద్యాన కళాశాల చిన్న లాటరీపి చెందిన తృతీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు ఉలవపాడులోని రైతు స్ఫూర్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నందు నిర్మిం చబడిన సోలార్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నందు విద్యార్థుల తరగతులలో భాగమైన ఉద్యానవన పంటలు విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ విధానం గురించి శిక్షణా కార్యక్రమం కొరకు తీసుకుని వెళ్లడం జరిగింది. రైతు స్ఫూర్తి చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వై.బాలచంద్ర విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని రకాల పండ్లు కూరగాయాలు ఆకు కూరగాలు వ్యాల్యుఎడిషన్ చేయడం ద్వారా నిల్వ సామార్థ్యాన్ని పెంచుతుంది. మార్కెట్‌లో మంచి ధర పలకడమే కాక ఈ పదార్థాలు విదేశీ ఎగుమతులకు కూడా మంచి అవకాశం ఉంది అని క్షుణ్ణంగా వివరించుట జరిగింది. విద్యార్థులు చదువు అనంతరం వారు సమయం ఉపాధి కల్పనకు ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా మంచి ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమం ఉద్యాన కళాశాలకు చెందిన ఎస్ఎం సైలజ, సహాయక ఉపాధ్యాయురాలు ఉద్యానశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.

సోమిరెడ్డి విజయానికి దోహదప

సోమిరెడ్డి ఆదేశాల మేరకు మామిడి పూడిలో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

ముత్తుకూరు, జులై 25, ప్రభాతవార్త : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరు నెలల నుంచి మూతపడి ఉన్న మామిడిపూడి హరిజనవాడలోని ఆర్ఓ ప్లాంట్‌ను పునరుద్ధరణ చేయడం జరిగిందని టిడిపి నాయకులు మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి సరస్వతి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల నుంచి ఆర్‌వో ప్లాంట్ మూతపడడంతో వాటర్‌కి చాలా ఇబ్బంది పడ్డామని ఈ విషయాన్ని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ దృష్టి తీసుకుని వెళ్లడంతో వెంటనే ఆర్‌వో ప్లాంట్‌కు మరమ్మత్తులు చేసి వాటర్ అందించమని చెప్పడంతో గురువారం నుంచి గ్రామస్తులకు మంచినీళ్లు అందించామని అన్నారు. దీనితో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, బల్లెం సుజన్, కాకి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల ఆస్తులపై వైసిపి కన్ను

నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త – వైద్యం : గత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆయన ఎమ్మెల్యేలు, మంత్రులు చోటామోటా నాయకులు ఈ జెడ్ విద్యా సంస్థలకు ఉన్న ఆస్తులపై కన్నేసి ఆ విద్య సంస్థలో మూతపడేలా చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదవారికి ఉచితంగా విద్యనందించాలనే ఉద్దేశంతో అనేక మంది ఎయిడెడ్ విద్యా సంస్థలను నెలకొల్పారు. వీరు చేస్తున్న సేవలను గుర్తించిన గత ప్రభుత్వాలు ఈ విద్యా సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తూ వచ్చాయి. దశాబ్దాల క్రితం నెలకొల్పిన ఈ విద్యా సంస్థలు యొక్క ఆస్తులు విలువ పెరగడంతో వైసిపి నాయకులు దృష్టి ఈ సంస్థలు ఆస్తులుపై పడింది. దాంతో ఆ విద్యా సంస్థలును ప్రభుత్వానికి అప్పగిస్తే, ప్రభుత్వమే నిర్వహిస్తుందని, లేదంటే తక్షణమే ఎయిడెడ్‌ను నిలిపివేస్తామని ప్రకటించిందని చెప్పారు. అది కాదంటే యాజమాన్యాలు ఆ విద్యా సంస్థలును ప్రైవేటుగా తమకు తామే నిర్వహించుకోవాలని చెప్పిందని తెలిపారు. దీన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించడంతోను, కోర్టు ఉత్తర్వులు మేరకు నాటి ప్రభుత్వం వెనక్కి తగ్గినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో 2002 ఎయిడెడ్ పాఠశాలలు ఉండగా వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వలన 423 విద్యా సంస్థలు మూతపడగా, 845 విద్యా సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను వదులుకొని ప్రైవేట్ విద్యా సంస్థలుగా మారిపోయాయన్నాడు. రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన నెల్లూరు విఆర్ కాలేజీతో పాటు నెల్లూరులో అనేక ఎయిడెడ్ విద్యా సంస్థలు మూత పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా విద్యా, ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ఎయిడెడ్ విద్యా సంస్థలు పై సమీక్ష చేసి నెల్లూరు విఆర్ కాలేజీ లాంట్ వాటితో పాటు అవకాశం ఉన్న అన్ని ఎయిడెడ్ విద్యా సంస్థలను పున: ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కైవల్యమ్మ ఔదార్యం

ఆత్మకూరు, జులై25, ప్రభాతవార్త : మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి కి చెందిన ఈటెల రాజమ్మ అనే పేద మహిళలకు అనారోగ్య సమస్యతో ఆపరే షన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని , ఆపరేషన్‌కు కావాల్సిన నగదు లేక ఇబ్బంది పడుతుండడంతో తమ సన్నిహ తుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్డె ఆనం కైవల్యమ్మ సహృదయంతో తన ధాత్ృత్వం తో ఆమె వైద్యానికి సహాయ పడ్డారన్నారు. ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ షకీలా వద్ద ఆపరేషన్ నిమిత్తం ఈటెల రాజమ్మ హాస్పిటల్లో చేరిన విషయం తెలుసుకొని డాక్టర్ షకీలాతో సంప్రదించి రాజమ్మ ఆపరేషన్‌కు కావలాఇ్సన సహాయ సహ కారా లు, మందులు అందించారు. దీంతో ఆమెకు ఆపరేషన్ చేయించి మందులను అందించి తమ ఆరోగ్యం మెరు గుపరచిని ఆనం కైవల్యమ్మకు , డాక్టర్ షకీలాకు రాజమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రాజమ్మ ఆరోగ్యపరిస్థితిని ఆనం కైవల్యమ్మకు తెలిపిన మాదాల కోటేశ్వరి, ఆత్మకూరు పట్టణానికి చెందిన వంటేరు మల్లిఖార్జునలు హాస్పిటల్‌వద్దకు వెళ్ళి రాజమ్మను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆనం కైవల్యమ్మ ఇటువంటి మరిన్ని సహాయ సహకారాలు నియోజకవర్గంలో అందించాలని వారు కోరారు.

కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబు ద్ధులు అందిస్తున్న అంగన్‌డాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్ వాడీ కార్యకర్తలు , ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టలన్నారు. కోవూరులోని లక్ష్మీపురం, కోనేటికయ్యలులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రా లను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు అందించే గుడ్డు యొక్క బరువు తప్పనిసరిగా 50 గ్రాములు ఉండాలన్నారు. 50 గ్రాముల కంటే తక్కువ ఉంటే గుడ్లను తీసుకోవద్దని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ఆధార్ క్యాంపు పరిశీలన

ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త : ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ పరిధిలోని శ్రీరామపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల ఆధార్ నమోదు పక్రియను గురువారం ఎంపీడీఓ ఎన్.విజయ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ నమోదు పక్రియ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. చిన్నారులకు తొలిసారిగా అందించే ఈ ఆధార్ వారి జీవితాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆదార్ నమోదు పత్రాన్ని ఎంపీడీఓ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంబూసియాతో దోమల నివారణ

నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త – వైద్యం : మన పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉన్నచోట్ల గంబూసియా చేపలను ఆ నీటిలో వదిలితే దోమలను నివారించవచ్చని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు. గురువారం కార్పొరేషన్ పరిధిలో డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాలలో గంభూషియా లార్వివోరస్ చాపలను డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం. పెంచలయ్య, డిఎంఓ ఈ. హుస్సేనమ్మ ఆధ్వర్యంలో వదిలారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వివిధ చోట్ల నీటి నిల్వలను గుర్తించి వాటిలో గంబూషియా చేపలను విడిచి పెట్టామన్నారు. ఇవి దోమల లార్వాలను ఆహారంగా తీసుకొని దోమల వృద్ధి చెందకుండా, దోమలతో వ్యాప్తి చెందే వ్యాధులను నివారించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని దోమల పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. అలాగే ఇంటి పరిసరాలలో ఎలాంటి నీటి నిల్వలు ఉండకుండా ప్రతి శుక్రవారం ప్రైడే డ్రై డే పాటించాలని రాత్రిపూట నిదురించునప్పుడు దోమ తెరలు వాడాలని తెలిపారు. అనంతరం మూలాపేటలోని శివాలయం కోనేరులో గంబుషియా చేపలను డిఎంహెచ్ఓ, డిఎంఓల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి నాగార్జున రావు, నెల్లూరు ఎస్ఓయు రిజర్వ్ ఓ. జై రాములు, నెల్లూరు ఎస్ఓయుయుఎల్‌బి ఈ. శాంసన్ బాబు, నెల్లూరు టిఎస్ఓయు ఎస్. రామారావు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూపులన్నీ ఏ-గ్రేడ్‌లో ఉండాలి

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పొదుపు గ్రూపులన్నీ ఏ-గ్రేడ్‌లోనే ఉండాలని , ఆదిశగా సీసీలు, వీవోఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇన్‌చార్జి ఏపీఎం రవిశంకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కోవూరు మండలంలో 73 శాతం మాత్రమే ఏ-గ్రేడ్‌లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూపుల గ్రేడ్ పెంచేలా చూడాలన్నారు. కోవూరు సంఘమిత్రకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 795 గ్రూపులకు 56 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 124 గ్రూపులకు 11 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. జులై 31 లోగా మరో 8 కోట్లు రుణాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పొదుపు గ్రూపుల్లోని సభ్యులకు వ్యక్తిగత రుణాల కింద ఒక లక్ష నుంచి 5 లక్షల రూపాయల వరకు అందజేయాలని ఆదేశించిందని, ఈ నేపథ్యంలో ఆదిశగా గ్రూపు సభ్యులకు వ్యక్తిగత రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మొత్తం గ్రూపులన్నీ ఏ-గ్రేడ్‌లోకి రావాలంటే క్రమం తప్పకుండా పొదుపు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించేలా చూడాలన్నారు. ముఖ్యంగా రికార్డు రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంఘమిత్ర పరిధిలోని వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ. సీసీలు రాము, సౌరీ, పద్మావతి, వసంత తదితరులు ఉన్నారు.

మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : దీర్ఘకాలిక రోగాలతో మంచంలో ఉండే వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం-2 ప్రాంతంలో గురువారం ఎఫ్‌డీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. నిర్లక్ష్యం చూపితే కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాలు అందించే బలవర్ధకమైన పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, పాలు, గుడ్లు సమపాళ్లలో తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ప్రజలు ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక తీసుకోవాలన్నారు.

నాగబాబును కలిసిన జనసేన నేతలు

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణిదల నాగబాబును మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో కోవూరు నియోజకవర్గ జనసేన పార్టీ కేర్ టేకర్ చప్పిడి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జనసేన నాయకులు కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా, కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అల్తాఫ్, తదితరులు ఉన్నారు. అనంతరం జనసేన పార్టీ సినియర్ నాయకుడు వేములపాటి అజయ్‌బాబును కలిసి పలు విషయాలపై చర్చించారు.

నేడు కన్యకా పరమేశ్వరికి గవ్వలతో అలంకారం

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 26 శుక్రవారం పర్వదినం సందర్భంగా కన్యకాపరమేశ్వరికి గవ్వలతో అలంకారం చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యార్థులు సమాజంలో సేవాభావం కలిగి ఉండాలి

కావలి రూరల్, జులై 25 ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి సమాజంలో సేవాభావం కలిగి వుండాలని ఎపిసిఆర్‌పిఎఫ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ మముల తెలిపారు. కావలి రూరల్ మండలం ఒట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కన్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కె.తిరుపాలు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నగళ్ళ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎపిసిఆర్‌పిఎఫ్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బెల్లంకొండ మముల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మముల మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, చెడు స్నేహాలకు దూరంగా వుండాలని కోరారు. కావలి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటేరు శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణను అలవాటు చేయాలని కోరారు. ప్లాస్టిక్ నిషేధం, వాడకం కలిగే దుష్ప్రరిణామాలు గురించి తెలిపారు. ఇప్పటి నుంచే చట్టాలు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, కావలి డివిజన్ మహిళా అధ్యక్షురాలు వంటేరు రోహిణి, జిల్లా ఇసి మెంబర్ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో రైతుల అనుమతి లేకుండా పైప్‌లైన్ వేస్తే చర్యలు

రాపూరు,జూలై 25 ప్రభాతవార్త : రాపూరు పెద్ద చెరువులో చెరువు అయుకట్లు రైతుల అనుమతి లేకుండా పైప్‌లైన్ వేస్తే చర్యలు తీసుకుంటామని రాపూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు పెద్ద చెరువులో పైప్‌లైన్ కోసం వేస్తున్న కాలువను ఆయన నిలు పుదల చేయించారు. ఈ సంద ర్భంగా పైప్‌లైన్ వేస్తున్న రైతుల నుండి అనుమతి లేకుండా పైప్‌లైన్ వేస్తే చట్టప రంగా చర్యలు తీసుకుంటామని తెలుపుతై ఇందుకు సంబ ంధించి ఆ రైతుల నుండి పైప్‌లైన్ వేయమంటూ లిఖిత పూర్వక స్టేట్‌మెంట్ తీసుకున్నారు.

ఆరుంధతీయవాడలో పేరుకుపోతున్న చెత్త.పట్టించుకోని అధికారులు

రాపూరు,జూలై25ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని ఆరుంధతీయ వాడలో చెత్త పేరుకుపో తున్న ప్పటికి స్థానిక పంచాయితీ అధికారులు స్పందించడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. బజా రువీధి నుండి అరుంధతీయ వాడకు వచ్చు డ్రైనేజి కాలువ చెత్తా చెదారంతో నిండిపోయి దుర్వాసన వేదజల్లడంతో పాటు, దీని ప్రభావంతో దోమలు పెద్ద ఎత్తున చేరి కాలనీ వాసులు డెంగ్యూ,మలేరియా లాంటి విష జ్వరాల భారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అయినప్పటికి పంచాయితీ వారు కాలువను శుభ్రపరచడం లేదని వారు అంటున్నారు. అలాగే కోయ్యల మిల్లు నుండి వెంకటేశ్వరా మహాల్‌కు నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డుపై చెత్త పేరుకోని పోయి రోడ్డు చెత్త తోట్టిని తలపిస్తుందని,దీంతో పట్టణంలోని పందులు అన్ని ఇక్కడే వుంటున్నాయని ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి డ్రైనెజి కాలువ శుభ్రపరిచి,రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తెలగించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు

విధులలో నిర్లక్ష్యం తగదు

వరికుంటపాడు, జులై 25, ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యంగ వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ వెంక ట కృష్ణకుమారి హెచ్చరించారు.బుధవారంమం డలంలోని కాన్‌చెరువు గ్రామ సచివా లయాన్ని ఆమె ఆకస్మికంగ తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు.అలాగే ప్రత్యేక ఆదార్ క్యాంపును పరిశీలించి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు అందజేశారు .ఈ సంద ర్భంగ ఆమె మా ట్లాడుతు జిల్లా కలెక్టర్‌ఆదేశాల మేరకు ప్రతి సచివాలయం పరిధిలో ప్రత్యేకంగ ఆదార్ క్యాం పులు నిర్వహి స్తున్నామని 5సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగ ఆదార్‌తీయడం జరుగు తుందన్నారు.కాబట్టి మండల ంలోని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే సచివాలయం సమయపాలన పాటిస్తు ప్రజలకు అందుబాటులో వుండాలని సర్వీసులను మరింత పెంచాలని సూసిం చారు. ఈ కార్యక్ర మంలో పంచాయతి కార్యదర్శులు జిలాని, దస్తగిరి మౌలాలి, సచివాలయ సిబ్బంది తదిత రులు పాల్గొ న్నారు.

ఒడిఎఫ్‌పై గ్రామ సభలు

వరికుంటపాడు, జులై25, ప్రభాతవార్తః రాష్ట్రాన్ని స్వశ్చాంధ్రప్రదేశ్‌గ మార్చడమే లక్ష్యంగ ఒడిఎఫ్ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు జి కొండారెడ్డిపల్లి సర్పంచ్ కుమిత ప్రతాప్‌రెడ్డి,పెద్దిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అరవ మాహేష్‌లు అన్నారు.గురువారం మండలంలోని ఆరెండు గ్రామాలలోఒడిఎఫ్‌పై ప్రత్యేక గ్రామసభలను చేపట్టారు.ఈసందర్భంగ వారు మాట్లాడుతు గ్రమంలో శానిటేషన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరు మరుగుదొడ్ల వాడకాన్ని అలవరచుకోవాలని,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండ తడి,పొడి చెత్తలను వేరువేరు డస్ట్ బిన్‌లలోవేయాలని చెప్పారు.జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగ ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సికిందర్,పంచాయతి కార్యదర్శి శివకుమార్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడులో కుక్కల బెడద

ఉలవపాడు, జులై 25, ప్రభాతవార్త : ఉలవపాడు గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల ప్రభావం అధికం కావడంతో చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలు వీటి భారిన పడి తీవ్ర గాయాలు పాలు అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. చిన్న పిల్లలు స్కూళ్లకు వెళ్లాలన్నా వృద్దులు ఇంటి నుండి బయటకు రావాలన్నా భయభ్రాంతులకు గురవుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోని నాధుడే లేడు. పంచాయతీ అధికారులు ప్రజలపై పన్ను వసూళ్లు చేసే శ్రద్ధ ప్రజల బాగోగుల పైన చూపట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కా మార్గం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

విద్యాశాఖ నుండి స్పాట్ అడ్మిషన్ల కొరకు షెడ్యూల్ విడుదల

కావలి రూరల్, జులై 25 ప్రభాతవార్త : పాలిటెక్నిక్ చదవగోరు విద్యార్థులకు విద్యాశాఖ నుండి స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాల కొరకు షెడ్యూల్ విడుదలైందని కావలి మండల రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. ఈ నెల 31వ తేదిన స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా దృవపత్రాల పరిశీలన, ఫీజుల చెల్లింపు అదే రోజు రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు నిర్వహిస్తారని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్, ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల ద్వారా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరవచ్చని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నామమాత్రం ఫీజు సంవత్సరానికి 5800 రూపాయలతో డిప్లమా చదివే అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తులు ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందుబాటులో వున్నాయని తెలిపారు. వివరాలకు 7989799136,990829908 నెంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

కరెంటు ఎప్పుడు వుండదో చెప్పండి

బిట్రగుంట, జులై 25 ప్రభాతవార్త : బోగోలు మండలంలోని పలు గ్రామాలలో గత 15 రోజుల నుండి విద్యుత్ సరఫరాలో తరచు అంతరాయం కలుగుతుంది. సిబ్బందిని అడిగితే సాంకేతిక కారణాలని, మరమ్మతుల కోసం నిలిపివేశామని రకరకాలుగా సమాధానాలు ఇస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు ఫోన్ చేసినా కూడా సంబంధిత అధికారులు సరిగా స్పందించడం లేదని అధికార పార్టీ నేతలే వారిపై మండిపడుతున్నారు. 24 గంటల పాటు అందుబాటులో వుండాల్సిన సిబ్బంది గ్రామాలలో వుండటం లేదని దీనిపై స్పందించి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మండలంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

పిల్లలకు ఉచిత వైద్య శిభిరం

ముత్తుకూరు, జులై 25, ప్రభాతవార్త : ముత్తూకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయితీలోని స్కూల్ పిల్లలకు అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు రాగల శివకృష్ణ, మామిడాల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి కారంశెట్టి శివరాం ప్రసాద్ శర్మ హాజరైయ్యారు. పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అపోలో డాక్టర్ భరత్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో వ్యాధుల పట్ల పిల్లలు చాలా అప్రమత్తంగా ఉండాలని, అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు సూచించారు. పారిశుద్ధ్యం లోపం వల్ల వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పరిశుభ్రతమైన ఆహారం కూడా పిల్లలు తీసుకోవాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు రాగల శివకృష్ణ మాట్లాడుతూ పిల్లలకు అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం. మంచి పరిణామం అని అపోలో హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాగల శ్యాం ప్రసాద్, పురిని మహేష్ కార్తిక్, వీర రాఘవయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అదనపు పొగాకు అమ్మకాలకు ఎటువంటి పెనాల్టీ లేకుండా అనుమతి

మర్రిపాడు,జులై25,ప్రభాతవార్త : 2023-24 పంటకాలానికి గత సంవత్సరం ఇచ్చినట్లు రైతులు పండించిన అదనపు పొలగాకును ఎటువంటి పెనాల్టీ లేకుండా అమ్ముకొనుటకు పొగాకు బోర్డు పొగాకు రైతులకు అనుమతినిచ్చిందని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. పెనాల్టీ లేకుండా అనుమతిఇవ్వడం వలన ప్రతి పొగాకు రైతులకు చాలా లాభం చేకూరుతుందన్నారు. రైతుల వద్ద నున్న అదనపు పొగాకు వివరాలు పొగాకు బోర్డును సంప్రదించి దరఖాస్తు చేసు కోవాలన్నారు. ప్రపంచదేశాల్లో పొగాకు పంట తగ్గడం వలన భారతదేశ పొగాకు మంచి డిమాండ్ వచ్చిందని కానీ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఉండదని కావున రైతులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చినంతవరకు మాత్రమే పొగాకు పండించాలని ఆయన తెలిపారు. 2024-25పంట కాలానికి ఎరువులు కావాల్సిన రైతులు పొగాకు బోర్డులో ఇండెంట్ ఇవ్వవలసిందిగా కోరారు. వచ్చే పంట కాలానికి సిటిఆర్ఐ, కందుకూరు నందు పొగాకు విత్తనాలు ఇస్తున్నారని, పొగాకు బోర్డు పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పొగాకు బోర్డు అనుమతి లేకుండా అనధికార బారన్‌లు నిర్మిస్తే వారిపై పొగాకు బోర్డు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని రాజశేఖర్ తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. అన్నారు. కోవూరు మండలంపాటూరు గ్రామ పంచాయతీలో గురువారం ఓడీఎఫ్‌పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టించుకోకపోతే ప్రస్తుతం ఈ పథకం ద్వారా దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత కోసం చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యం గా పంచాయతీ అభివృద్ధి కోసం ఇంటి పన్నులు, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించేలా ప్రజలు సహకరిం చాలన్నారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వాధ్యలపై ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడమే కాకుండా వాటర్ ప్లాంట్‌లోని నీటిని సంబంధిత గ్రామాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వాటర్ టెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీరామాంజనేయులు ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, గ్రామ సర్పంచ్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఏపి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసిన రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య అధ్యక్షులు

ఉదయగిరి,జులై 25,ప్రభాతవార్త : వెలగపూడి సచివాలయంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారిని స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య అధ్యక్షులు పి వి రమణయ్య కలసి ఒకటి రెండు,మూడు తరగతులను అంగన్వాడీలలోను,నాలుగు,ఐదు తరగతులను హై స్కూల్ కలపటం వలన,హై స్కూల్ దూరంగా ఉన్నందున, చిన్న పిల్లలు హై స్కూల్ కి వెళ్లలేక,స్కూల్లు మానేసి డ్రాపౌట్సుగా మారారని, తమరు ఆలోచించి, ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు తరగతులను అలాగే ఉంచి, ప్రాథమిక పాఠశాలలను కొనసాగించుటకు జీవో తేవాలని,తద్వారా డ్రాపౌట్స్ శాతం తగ్గుతుందని మినిస్ట్రీ గారికి తెలియపరచగా ఆయన ఒప్పుకున్నారు తాము సమస్యను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో విచారించి తొందరలోనే పరిష్కార మార్గాన్ని కనుగొంటామని అందరికీ యోగ్యమైన కార్యచరణ చేపడతామని తెలిపారని తెలియజేశారు

బాల్యదశలోనే ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని అలవర్చుకోవాలి

మృగాళ్ల దాడులు నుంచి రక్షణగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి

ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద

కావలి, జులై 25 ప్రభాతవార్త : బాల్యదశలోనే ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని అలవర్చుకోవాలని, మృగాళ్ల దాడుల నుండి రక్షణగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద పిలుపునిచ్చారు. గురువారం కావలి విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాలలో కావలి ఉమెన్ ఫోర్స్, జమాయితే ఇస్లామి ఇహింద్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయిని పి.లక్ష్మి మాధవి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో శారద పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల విద్య ఇంటికి మాత్రమే కాదని యావత్ సమాజానికి కంటికి వెలుగు వంటిదన్నారు. అమ్మాయిలు బాల్యదశ నుండి నైతిక, సామాజిక, జీవిత విలువలను విద్యతో పాటు అల వర్చుకుని ఉత్తమ దేశ పౌరులు కావాలన్నారు. ప్రపంచ స్థాయిలో, ఉన్నత స్థాయిలో స్థిరపడి ఎన్నో రంగాలలో తమ శక్తియుక్తులు చాటిన, చాటుతున్న మహిళలు ఒకనాటి బాలికలేనని గుర్తు చేశారు. విద్యతో పాటు పాఠ శాలలో బాలికలకు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్పించడం సిలబస్‌లో భాగం చేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా ఇటీవల ఆడబిడ్డలపై అఘాత్యాలు ఎక్కువయ్యాయన్నారు. నేరాలకు పాల్పడిన నిందితుల కు కఠిన శిక్షలు వేయాలన్నారు. ఆడ పిల్లలు ఎవరి మాయమాటలకు, పరాయి మగాళ్ల ఆకర్షణలకు లోనై మోసపోవద్దన్నారు. సమాజంలో ఒక్క జులై నెలలోనే పలువురు బాలికలపై జరిగిన అఘాత్యాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కార్యదర్శి ఫాతిమా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మిమాధవి, మహాలక్ష్మి, రాజ్యలక్ష్మి, అన్నపూర్ణ, స్నేహలత, మాధవి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉమెన్ ఫోర్స్ సభ్యులు, జమాయితే ఇస్లామి ఇహింద్ సభ్యులు నూర్జహాన్, బుస్సా సుమయ్య, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఇనమడుగులో తొలగిన ఆక్రమణలు

కోవూరు జూలై 25 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పాచంయతీ పరిధిలో పడుగుపాడు సహకార సొసైటీకి సంబంధించిన పాత గోదాము ప్రాంతంలో గత సంవత్సరాలుగా నాలుగు గృహాలు ఆక్రమించుకుని ఉన్నాయి. ప్రస్తుతం సొసైటీకి సంబంధించిన ఈ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించారు. దీంతో ఈ స్థలం ముందు ఆక్రమణలో ఉన్న గృహాల వారిని ఒప్పించి వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని ఏర్పాటు చేసేలా పడుగుపాడు సహకార సొసైటీ చర్యలు తీసుకుంది. దీంతో ప్రాంతంలోని ఆక్రమణలు పూర్తిగా జేసీబీ ద్వారా తొలగించేలా సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

అపస్మా నూతన కార్యవర్గం ఎంపిక

వింజమూరు, జులై25, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గ అపస్మా సంఘం నూతన కమిటీని గురువారం ఎంపిక చేశారు. కమిటీ అధ్యక్షుడిగా శ్రీ నేతాజివికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.వి.రత్నం ఎంపికయ్యారు. దుత్తలూరు సిద్దార్థ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ కరస్పాండెంట్ కె.ఉదయ్‌శంకర్‌రెడ్డి కార్యదర్శిగా, కలిగిరి పవిత్ర స్కూల్ కరస్పాండెంట్ మాదాల శ్రీనివాసులు కోశాధికారిగా ఎంపికయ్యారు. వీరిని నియోజకవర్గంలోని అన్ని ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. గౌరవ అధ్యక్షులుగా శ్రీవివేకానంద స్కూల్ కరస్పాండెంట్ మద్దూరు గోపాల్‌రెడ్డిని నియమించారు. వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో అపస్మా సీనియర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, అపస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, అపస్మా జిల్లా అధ్యక్షుడు నేల నూతన శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, కోశాధికారి కృష్ణారావ్‌లు పాల్గొన్నారు.

శ్రీగురప్పస్వామి 13వ వార్షికోత్సవ వేడుకలు

వింజమూరు,జులై25,ప్రభాతవార్త : వింజమూరు నడిమూరులో వేంచేసియున్న శ్రీగుర్రప్పస్వామి, అంకాలమ్మ, నాగవరపమ్మలు 13 వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పశువులేటి శివశంకర్‌శర్మ పర్యవేక్షణలో స్వామివారి కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందు కు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శిం చుకొని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. నడిమూరు భక్తబృందం పాల్గొన్నారు.

సభాపతి దృష్టికి గ్రామీణ వైద్యుల సమస్యలు

వింజమూరు,జులై25,ప్రభాతవార్త : రాష్ట్రంలోని గ్రామీణ వైద్యుల ఽ(ఆర్ ఎంపి) తమ సమస్యల పరిష్కారానికి తెలుగునాడు కమిటీ పారా మెడికల్ అసోసియేషన్ గురువారం రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రసూల్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు, బోర్డు ఏర్పాటుకు సభాపతి కి వినతిపత్రం అందజేశారు. సభాపతి గ్రామీణ వైద్యుల వినతిపత్రాన్ని ఐటి శాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

రేపటి మండల సమావేశానికి ఎమ్మెల్యే కురుగోండ్ల

రాపూరు,జులై25ప్రభాతవార్త : రాపూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం మద్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నారని, ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ హాజరైతున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల నేత, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,బి.జే.పి,జనసేన నాయకులు,గ్రామ సర్పంచ్‌లు,యంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

విద్యా సమస్యల్ని పరిష్కరించాలి

అల్లూరు, జులై 25 ప్రభాతవార్త : రాష్ట్రంలోని విద్యా సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురువారం యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జివో నెం.117ని రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతూ ఎంపిడివో జ్యోతికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్.కె.అహ్మద్‌బాషా, పరిటాల రవి, ఆల్తూరు శ్రీనివాసులరెడ్డి, మల్లికార్జునరావు, పురిణి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అందత్వ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

బుచ్చి జులై 25 ప్రభాతవార్త : పాఠశాలల పిల్లల్లో అంతత్వాన్ని నివారించడం అందరి బాధ్యతఅని కంటి వైద్యనిపుణులు ఎం.శ్రీలేఖ అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం పాఠశాల పిల్లల్లో ఏర్పడే కంటి సమస్యలపై జిల్లా అందత్వ నివారణా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు తరచుగా పిల్లలో వచ్చే హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి, గ్లకోమా,కండ్లు కలక వంటి వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. త్వరలోనే పాఠశాలలోని పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు పరికరాలు అందజేస్తామన్నారు. మండల విద్యాశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎం.సుజాత, పి.వసీష్, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండి కోట సుధీర్‌కుమార్,సిఆర్ఎంటి పి.మహేష్ పాల్గొన్నారు.

శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో రోబోట్ తయారిపై అవగాహన

బుచ్చి జులై 25 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో గురువారం స్కిప్ కంపెనీ వారు రోబోట్ తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో ఎలక్ట్రానిక్ కంప్యూటర్ సౌండ్ సిస్టమ్స్ గురించి రోబో ఏలా పనిచేస్తుంది అనే విషయాలు క్షుణంగా వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తికరంగా ఈకార్యక్రమంలో పాల్గొని విక్షించారు.ఈకార్యక్రమంలో శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ కరస్పాండెంట్ నేలనేతల శ్రీదర్,స్కిప్ కంపెనీ వారు ఉన్నారు.

ఆక్రమణలపై ఆర్‌డిఒ పరిశీలన

చేజర్ల జులై 25 ప్రభాతవార్త : చేజర్ల మండలం తూర్పు కంభం పాడు గ్రామంలో నేర్మించిన పంచేటి కృష్ణవేణికి సంబందించి ఇంటికి సంబందించిన మెట్లు ప్రభుత్వ స్థలంలో ఉండడంతో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత గురువారం పరిశీలించారు. ఆక్రమ కట్టడంలో నేర్మించిన మెట్లను తక్షణమే తొలగించాలని ఆగ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.అలాగే పంచేటి కృష్ణవేణి, పెంచల కృష్ణయ్య మద్య బాట వివాదం గత కొన్ని సంవత్సరాల నుండి ఉండడంతో పరిశీలించారు.ప్రభుత్వ స్థలంగా గుర్తించి పంచేటి కృష్ణవేణికి సంబందించిన ఎరువు దిబ్బలను తక్షణమే తొలగించాలని ఎంపిడికి సూచించారు. అలాగే గ్రామంలో ఇరగబోయిన వెంకట కృష్ణయ్యకు సంబందించిన ప్రభుత్వ స్థల ఆక్రమణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేకారులను ఆదేశించారు. ఎంతో కాలంగా ఆక్రమ కట్టడాలు తొలగింపులపై ఫిర్యాదు వున్నా గతంలో స్పందన కరువైంది.ప్రస్తుతం గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆర్‌డిఒ ఈ మేరకు ఆదేశాలు జారి చేసింది. అంతే కాకుండా పెళ్ళేరు గ్రామ పంచాయితీలో పెన్నా పోరంబోకు ప్రభుత్వ భూములు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆదికారులను ఆదేశించారు. ఇన్‌చార్జి తహసిల్దారు అశోక్ కుమార్, ఇన్‌చార్జి ఎంపిడిఒ విజయలలిత,మండల సర్వేయర్ మనోజ్,ఆర్ఐ సుమతి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాదాల రామచంద్ర హఠాన్మరణం తీవ్ర ఢిగ్భ్రాంతిని గురిచేసింది : కాకర్ల

ఉదయగిరి,జులై 25,ప్రభాతవార్త : ఎంపీటీసీ సభ్యులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, సౌమ్యులు మాదాల రామచంద్ర హఠాన్మరణం తనను తీవ్ర ఢ్భ్రాంతికి గురిచేసిందని కాకర్ల సురేష్ తెలియజేశారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరనా లోటని,వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, మాదాల రామచంద్ర కుటుంబ సభ్యులకు తన ప్రగడ సానుభూతిని తెలియజేసారు.ఎన్నికల సమయంలో పెద్దగా అండగా ఉండి తన గెలుపు కొరకు ఎంతో శ్రమించి ఆయన సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆకాల మరణం జీర్ణించుకోలేకపోతున్నానని మా కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కలిసిపోయి మమ్మల్ని ఆప్యాయంగా ఆదరించి రాజకీయంగా ఎన్నో మెలకువలు నేర్పిస్తూ ముందుకు నడిపించిన మాదాల మృతి తన కుటుంబ సభ్యులను కూడా తీవ్ర బాధను మిగిలించిందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు

చేజర్లలలో శిక్ష సప్తహా వారోత్సవాలు

చేజర్ల జులై 25 ప్రభాతవార్త : చేజర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో శిక్ష సప్తహా వారోత్సవాలు నాలుగో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు కంభంపాడు, ఆదూరు పల్లి, చిత్తలూరు, ఏటూరు, ఓబులాయపల్లి హరిజనవాడ, నూతక్క వారి కండ్రిక, చేజర్ల, పలు పాఠశాలలో శిక్ష సప్తహా వారో త్సవాలు నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా విద్యార్థుల చేతకళలు, సంస్కృతి,సాంస్కృతిక వైవిధ్య ప్రోత్సహం, నృత్యాలు,జానపదం, వివిధ బాషల సంస్కృ తి తెలియజేశారు. టికెపాడు ఉన్న పాఠశాలలో సాంప్రదాయ వేషదారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే ఆదూరుపల్లి ఉన్నత పాఠశాలలో భరత మాత చిత్రపటాన్ని నేలపై చిత్రించారు. ఏటూరు పాఠశాలలో విద్యార్థులు సాంప్రదాయ వేషదారణ, స్వతంత్ర సమరవీరుల వేషదారణ, పలు సన్నివేశాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఓబులాయపల్లి హరిజనవాడలో పాఠశాల పిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉపాధ్యాయురాలు అరుణమ్మ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌర్యానికి పాల్పడిన వారి వివరాలు తెలిపితే ప్రోత్సాహకాలు

నెల్లూరు, జులై 25, ప్రభాతవార్త – వైద్యం : దొంగతనంగా విద్యుత్తును వాడిన వారి వివరాలు తెలియజేసిన వారికి ప్రోత్సాహకాలు అందించబడతాయని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ తెలిపారు. గురువారం నగరంలోని విద్యుత్ భవన్‌లో వి. విజయన్ విలేకరులతో మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు గాని, విద్యుత్ తీగెలు గాని దొంగలించబడిన ఎవరైనా మీటరు లేకుండా వైర్లను విద్యుత్ తీగెలకు తగిలించి విద్యుత్ చౌర్యం చేసినా, సర్వీసు, నెంబర్ లేకుండా మీటరు బిగించి విద్యుత్ చౌర్యం చేసినా, రాత్రి సమయాలలో వైర్లు విద్యుత్ తీగలకు తగిలించి విద్యుత్ చౌర్యం చేస్తూ ఉదయాన్నే వాటిని తొలగించి మరలా అదే విధంగా విద్యుత్ అధికారులకు గాని, విద్యుత్ విజలెన్స్ అధికారులకు తెలియజేయాలని విజ్ఞాప్తి చేశారు. వివరాలు తెలియచేసిన వారి పేర్లు అత్యంత గోప్యంగా ఉంచబడుతాయని, విద్యుత్ చౌర్యం చేసిన వారి వివరాలు తెలియచేసి వారికి తగిన పోత్సాహకాలు డిపార్ట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మీరు సంప్రదించవల్సిన అధికారుల ఫోన్ నెంబర్లలో 9440811787, 9490615816 సంప్రదించవచ్చునన్నారు.

జీవో నెంబర్ 117 రద్దు చేయాలి

సంగం జులై 25 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ రాష్ట్ర కమీటి పిలుపు మేరకు మండలాభివృద్ధి అధికారి,తహసిల్దారు మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాల నందు ఉపాధ్యాయుల సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంగం మండల ప్రధాన కార్యదర్శి వేణు,అధ్యక్షులు ఐ ప్రసాద్ మాట్లాడుతు ప్రస్తుతం విద్యావ్యవస్థకు గుది బండగా మారినటువంటి 117 జీవో రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఒకే కామన్ సిలబస్‌ను అమలు చేయాలని ఉన్నత పాఠశాలలో తెలుగు,ఇంగ్లీషు మీడియం సమానంగా నడపాలని ప్లస్‌టు పాఠశాలలో రెగ్యులేటర్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పాఠశాల గ్రాంట్లు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ సంగం మండల ప్రధాన కార్యదర్శి వేణు, అధ్యక్షులు ప్రసాద్, యుటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా పాఠశాలల్లో అవసరమైన చోట ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆధికారులను కోరినట్లు వారు తెలిపారు.